

# ANAKAPALLI DISTRICT POLICE

# NEWSPAPER CLIPPINGS DT.10.04.2023

ఈనాడు
epaper.eenadu.net

కళ్లముందే రోడ్డు ప్రమాదం జరుగుతుంది. క్షతగాత్రులు రక్తపు మడుగు మధ్య పడి ఉంటారు. చూసినవారిలో చాలామంది 108కి గబగబా ఫోన్ చేస్తారు. కానీ వారి సొంత వాహనంలో ఎక్కించుకుని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లడానికి సాహసించరు. అలా తీసుకెళ్తే ఏమైనా పోలీస్ కేసుల్లో చిక్కుకుంటామేమో. . లేక కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందేమో అన్న సంశయం. క్షతగాత్రులను ఎంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తే ప్రాణాన్ని కాపాడవచ్చు. మిగిలిన సందేహాలన్నీ పక్కనెట్టి ప్రాణాపాయంలో ఉన్న వారిని ఎవరైనా కాపాడితే ప్రభుత్వం వారిని గుడ్ సమారిటన్‌గా (మంచి పౌరుడు) గుర్తిస్తుంది. అంతే కాదు... రూ. 5 వేల పారితోషికాన్ని అందిస్తుంది. అయితే.. అనకాపల్లి జిల్లాలో ఇప్పటివరకు ఒక్కరూ ఈ ప్రశంసను కానీ, పారితోషికాన్ని కానీ అందుకోలేదు.

## మీరెందుకు మంచి పౌరుడు కాకూడదు?

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

కాలంతోపాటు ప్రయాణం జోరందుకుంది. వాహనాల వేగం పెరిగింది. దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవిస్తే తీవ్రతా అంతే ఉంటోంది. జిల్లాలో 2021-22 నడుమ ఏడాది కాలంలో 748 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇందులో 347 మంది మృత్యువాత పడ్డారు. 2022-23 సంవత్సరంలో 696 ప్రమాదాలు జరగ్గా 311 మంది దుర్మరణం పాలయ్యారు. మరెంతో మంది గాయపడ్డారు. వెళ్తున్న దారిలో కళ్లముందు ప్రమాదం జరిగినా చాలామంది ఏమైందని ఆరాతీసి వెళ్లిపోతుంటారు. కానీ వీలును బట్టి క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చడానికి ముందుకొస్తున్న వారు అరుదుగా ఉంటున్నారు. ప్రమాదం జరిగిన గంటలోపు మెరుగైన వైద్యం అందిస్తే క్షతగాత్రులను చాలావరకూ కాపాడగలమనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి 108 వాహనం రావడం ఒక్కోసారి ఆలస్యంగా రావచ్చు. ఈ సమయంలో వీలును బట్టి సొంత వాహనం లేదా ఇతర వాహనాల్లో క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చడానికి ముందుకు రావాలంటూ అధికారులు ప్రచారం చేస్తున్నారు. ఇలా స్పందించే వారికి ప్రభుత్వం తరఫున 'గుడ్ సమారిటన్' ప్రోత్సాహక నగదు బహుమతి అందిస్తున్న విషయంపై చాలామందికి అవగాహన లేదని గుర్తించారు. అందుకే మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువతకు అవగాహన కల్పించేలా రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు చేపట్టారు.

### గుడ్ సమారిటన్‌కు ప్రోత్సాహం

రోడ్డు ప్రమాదాలు జరిగే సమయంలో స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చి వారి ప్రాణాలు కాపాడేందుకు ముందుకు రావాలి. వారిని గుడ్ సమారిటన్‌గా గుర్తించి నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తాం. రోడ్డు ప్రమాదాల నివారణకు శాఖల వారీగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా ప్రమాదం జరిగితే క్షతగాత్రులకు సకాలంలో వైద్య సేవలు అందించేలా దగ్గరలోని వారు ఆసక్తి చూపాలి. దీనివల్ల ప్రాణాలను నిలపవచ్చు.



– గౌతమి, ఎస్పీ



జాతీయరహదారిలో ప్రమాదం (పాత చిత్రం)



ప్రమాదంలో గాయపడిన వారికి అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్స

### అపోహలు వీడాలి

క్షతగాత్రులను ఆసుపత్రిలో చేరిస్తే ఏమైనా ఇబ్బందులు ఉంటాయోనన్న అపోహల్లో చాలా మంది ఉంటారు. దీన్ని విడనాడాలి. ఎలాంటి కేసులూ ఉండవు. పైగా ఆసుపత్రిలో సకాలంలో చేర్చి ప్రాణాలను నిలిపేవారిని గుడ్ సమారిటన్‌గా గుర్తించి రూ. 5 వేల నగదు బహుమతిని అందిస్తాం. ఆసుపత్రిలో క్షతగాత్రులను చేర్చిన వారి పేరు నమోదుచేస్తాం. వారి వివరాలు గోప్యంగా ఉంచమంటే అలానే చేస్తాం. కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో ప్రతినెలా రహదారి భద్రత సమావేశం జరుగుతుంది. దాంట్లో గుడ్ సమారిటన్‌ని గుర్తించి వారికి నగదు ప్రోత్సాహాన్ని అందిస్తాం. దీనిపై ప్రచారం చేస్తున్నాం.



– ఎం.వీర్రాజు, అనకాపల్లి జిల్లా రవాణా శాఖాధికారి

ఇటీవల సబ్బవరం రహదారిలో రోడ్డు ప్రమాదం జరగ్గా క్షతగాత్రురాలిని సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి తన వాహనంలో పంపి ఆసుపత్రిలో చేర్చారు.

రెండేళ్ల క్రితం అనకాపల్లి అగనంపూడి రహదారిలో దంపతులు ద్విచక్రవాహనంపై పడిపోగా అటువైపుగా వెళ్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తన కాన్వాయ్ వాహనంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రి తరలించేలా చేశారు.

రెండేళ్ల క్రితం రేబాక వద్ద రోడ్డు ప్రమాదం జరగ్గా ఇద్దరు క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తన వాహనంలో క్షతగాత్రులను ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స అందించారు.

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

# అమ్మకు నీరాజనం

- నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తులు



రహదారిపై క్యూలైన్‌ల్లో భక్తులు



అమ్మవారి ముఖద్వారం వద్ద భక్తులు

అనకాపల్లిటౌన్‌: ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవర పాలెం నూకాంబిక అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొత్త అమావాస్య జాతరలో భాగంగా మూడో ఆదివారం ఉమ్మడి విశాఖ జిల్లా, విజయ నగరం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం చుట్టూఉన్న చలువ పందిళ్లలో కుటుంబ సమేతంగా వంటకాలు తయారు చేసి, అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, భోజనాలు చేశారు. కొంతమంది భక్తులు తమ ఇళ్ల వద్ద శనివారం రాత్రి అమ్మవారిపాట నిర్వహించి, కాలి నడకన ఆలయానికి చేరుకున్నారు. క్యూలైన్లన్నీ తెల్లవారు జామునుంచి సాయంత్రం వరకూ రద్దీగా ఉన్నాయి.ప్రత్యేక దర్శనం, ప్రముఖుల క్యూలైన్లు కూడా రద్దీగా ఉన్నాయి. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక దర్శనం కల్పించడంతో పాటు, బాలింతలు పిల్లలకు పాలు ఇచ్చేందుకు ప్రత్యేక రూమ్‌లు ఏర్పాటు చేశారు. శ్రీ హరిసేన సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు తాగునీరు, మజ్జిగ అందజేశాయి. డిప్యూటీ కమిషనర్‌ ఎస్‌.సుజాత, ఆలయ ఈవో బండారు ప్రసాద్‌ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణ, ట్రాఫిక్‌ సీఐలు దాడి మోహనరావు, టి.శ్రీనులు ట్రాఫిక్‌ సమస్యలేకుండా చర్యలు తీసుకున్నారు. ఆయలం వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా శోభాయాత్ర



కోలాటమాడుతున్న మహిళా భక్తులు



యాత్రలో మాట్లాడుతున్న జనార్దజీ

అనకాపల్లిటౌన్‌: హిందువులంతా ఐక్యంగా ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్‌ ప్రాంత సహప్రచారక్‌ జనార్ధజీ అన్నారు. అయోధ్యలో శ్రీరామమందరం నిర్మాణాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హనుమాన్‌ శోభాయాత్ర ఆదివారం అనకాపల్లి పట్టణంలో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో హిందూదేవాలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సంఘటన్‌ మంత్రి మధు ఖర్‌జీ, యాత్ర కన్వీనర్‌ చదరం బాబూరావు, సభ్యులు కొణతాల జనార్దన్‌, కరణం నూకరాజు, పి.అప్పారావు, విశ్వహిందూ పరిషత్‌ అధ్యక్షుడు బంకుపల్లి సత్యనారాయణ, పరిషత్‌ రాష్ట్ర సభ్యులు శ్రీకాళహస్తి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గండి వెంకట సత్యనారాయణ, కర్రి రామకృష్ణ పాల్గొన్నారు. హనుమాన్‌ శోభాయాత్రతో పట్టణమంతా సందడి వాతావరణం కనిపించింది. జై హనుమాన్‌... జై శ్రీరామ్‌... జై హనుమాన్‌.. నామస్మరణతో పట్టణం మార్మోగింది.

అనకాపల్లి– విశాఖ రహదారిలో నిర్వహించిన ర్యాలీలో 5 వేల మంది భక్తులు పాల్గొన్నారు. శోభాయాత్రతో రహదారులు కిక్కిరిసిపోయాయి. హనుమాన్‌ ఉత్సవ విగ్రహ రథం ఊరేగింపు ముందు ఆంజనేయస్వామి వేషధారణ, భజన, కోలాటాలు ఆకర్షణగా నిలిచాయి.

Date: 10/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఫార్మాసిటీలో ట్యాంకర్ నుంచి రసాయనం లీక్

**కళ్లు మంటలు, వికారంతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు**

- లంకెలపాలెం సమీపంలో ఏలేరు కెనాల్ వద్ద ఘటన
- అప్రమత్తమై ప్రమాదాన్ని నివారించిన అధికారులు

సాక్షి, అనకాపల్లి/పరవాడ (పెందుర్తి): జేఎన్ ఫార్మాసిటీలో మైలాన్ పరిశ్రమకు తరలిస్తున్న ప్రమాదకర ఫినైల్ మెర్కాప్టన్ (థియో ఫినైల్) రసాయనాన్ని ట్యాంకర్ నుంచి దిగుమతి చేస్తుండగా లీక్ కావడంతో సమీప ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం ఏలేరు కాలువ సమీపంలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల ఫిర్యాదుతో పరవాడ సీఐ పి.ఈశ్వరరావు, ఎమ్మార్వో పి.ప్రకాశ్‌రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈఈ పి.శ్రీనివాసరావు రంగంలోకి దిగి ఆ ట్యాంకర్‌ను మైలాన్ కంపెనీకి తరలించి అన్‌లోడ్ చేయించడంతో ముప్పు తప్పింది.

## సురక్షితంగా అన్‌లోడింగ్

ప్రమాదకరమైన విషవాయువును తీసుకొచ్చిన మైలాన్ కంపెనీ, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం, హైదరబాద్‌లోని సంజయ్ కెమికల్స్‌పై కేసు నమోదు చేశామని పరవాడ సీఐ పి.ఈశ్వరరావు చెప్పారు. 4 టన్నుల థియో ఫినైల్‌ను తక్షణమే మైలాన్ పరిశ్రమకు తరలించి లీక్ కాకుండా అన్‌లోడ్ చేయించామన్నారు. ఎటువంటి ప్రాణాపాయం లేకుండా అధికారులు అప్రమత్తమై జాగ్రత్తలు తీసుకున్నారని పేర్కొన్నారు.

## అసలేం జరిగిందంటే..

ఫార్మాసిటీలో మైలాన్ యూనిట్-9 పరిశ్రమ యాజమాన్యం థియో ఫినైల్‌ను హైదరాబాద్‌లోని సంజయ్ కెమికల్స్ నుంచి దిగుమతి చేసుకుంది. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి బయలుదేరిన ట్యాంకర్ లారీ ఆదివారం ఉదయం 7.30 గంటలకు మైలాన్ యూనిట్-9కు చేరుకోగా.. దానిని అన్‌లోడ్ చేస్తున్న క్రమంలో కార్మికులు లీకేజీని గుర్తించి ట్యాంకర్‌ను వెనక్కి పంపించారు. దానిని ఏలేరు కాలువ సమీపంలో నిలిపి వేయడంతో లీకేజీ మరింత ఎక్కువైంది. రసాయన వ్యర్థాలు ఎక్కువ మొత్తంలో లీక్ కావడంతో అటుగా రాకపోకలు సాగించే లంకెలపాలెం పరిసర గ్రామాల ప్రజలు, అక్కడ నుంచి వెళ్లే వాహన చోదకులు భరించలేని కళ్ల మంటలు, వికారంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికుడు సుందరపు శ్రీనివాసరావు పోలీసులు ఫిర్యాదు చేయడంతో పోలీస్, రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రసాయనం లీకైన ప్రదేశానికి చేరుకుని లీకేజీని గుర్తించి వాసన రాకుండా చర్యలు చేపట్టారు. పరవాడ తహసీల్దార్ వి.ప్రకాశరావు, సీఐ పి.ఈశ్వరరావు లీకైన డ్రమ్ములను గుర్తించి వాటిలో ఉన్న రసాయనాన్ని వేరే డ్రమ్ముల్లో నింపి సమస్యను చక్కదిద్దారు. సమస్యపై స్పందించిన పీసీబీ ఏఈ శ్రీనివాసరావు, ఇతర అధికారులు మైలాన్ పరిశ్రమ యాజమాన్యం నుంచి వివరాలు రాబట్టారు. మైలాన్ కంపెనీ, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం, హైదరబాద్ సంజయ్ కెమికల్స్‌పై పరవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాన్స్‌పోర్టర్ వీరాంజనేయని అదుపులోకి తీసుకున్నారు.



ఏలేరు కాలువ సమీపంలో లీకైన రసాయనం

ఈనాడు
epaper.eenadu.net

# గోవాడలో బాలికల ఆకలి కేకలు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: భోజనం బాగో లేదని అడిగితే కొడుతున్నారు.. రాగిజావ ఇవ్వడంలేదని ప్రశ్నిస్తే మోకాళ్లదండ వేయిస్తున్నారు.. చేతులపై వాతలు పెడుతున్నారని.. ఇలా చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాలికలు కన్నీరుమున్నీరయ్యారు. గోవాడ బీసీ బాలికల వసతిగృహంలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 132 మంది బాలికలు ఉన్నారు. రోజూ సక్రమంగా మెనూ అమలు కావడంలేదని, అడిగితే ఇన్‌ఛార్జి వార్డెన్ పార్వతి చిత్రహింసలకు గురిచేస్తున్నారని పలువురు బాలికలు వాపోయారు. తమ ఇబ్బందులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లడంతో వారంతా వచ్చి వార్డెన్ పార్వతిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఆదివారం సాయంత్రం సిద్ధమయ్యారు. ప్రతిరోజూ బంగాళ దుంప కూర పెడుతున్నారని, మెనూ ప్రకారం గుడ్లు ఇవ్వక పోవడం, బిర్యానీ ముద్దయిపోవడం, గోధుమ పిండిలో పురుగులు ఉంటున్నాయని 6, 7వ తరగతులకు చెందిన బాలికలు దాడి కల్పన, వై.వేదశ్రీ, ఎం.లావణ్య వై.స్వాతి తదితరులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అందుబాటులోలేని ఈ వార్డెన్ మాకొద్దు అంటూ బాలికలంతా గగ్గోలు పెడుతున్నారు. మరుగుదొడ్లు బాగోలేవని, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నామని గదుల్లో ఫ్యాన్లు తిరగడం లేదని వాపోయారు. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడువాక సత్యారావు వసతిగృహానికి వచ్చి బాలికలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇటువంటి పరిస్థితి మళ్లీ పునరావృతమైతే అధికారులకు ఫిర్యాదు చేస్తామని వార్డెన్‌ను మందలించారు. బాలికల ఆరోపణలపై వార్డెన్ పార్వతిని వివరణ కోరగా మెనూ పక్కాగా అమలు చేస్తున్నానని చెప్పారు. వంట పనివారు తనపై లేనిపోని బురద జల్లుతున్నారని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా బాలికలను బాగానే చూసుకుంటున్నానని చెప్పుకొచ్చారు.



గోవాడ బీసీ బాలికల వసతిగృహంలోబాలికలు

ఈనాడు
epaper.eenadu.net

# రసాయనం లీకేజీ ఘటనపై కేసు నమోదు



దర్యాప్తు చేపడుతున్న సీఐ ఈశ్వరరావు, రెవెన్యూ అధికారులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం ఏలేరు కాలువ దరి సర్వీసు రోడ్డులోని వ్యాన్‌లో ఉన్న డ్రమ్ముల నుంచి థియో ఫెనాల్ విష రసాయనం లీకైన ఘటనపై ఆదివారం రాత్రి మూడు సంస్థల యాజమాన్యాలపై కేసు నమోదు చేశామని సీఐ ఈశ్వరరావు తెలిపారు. రసాయన డ్రమ్ములను సరిగా ప్యాకింగ్ చేయకుండా పంపించినందుకు హైదరాబాద్‌కు చెందిన సంజయ్ కెమికల్స్ సంస్థ, వ్యాన్‌లోని డ్రమ్ములను భద్రంగా తరలించకపోవడంతో వీరాంజనేయ ట్రాన్స్‌పోర్టు, డ్రమ్ములను దించకుండా తిరిగి పంపించినందుకు ఫార్మా సిటీలోని మైలాన్ ఫార్మాకు పెనీ యూనిట్-9 సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేశామని సీఐ వెల్లడించారు. 'కళ్ల, ముఖం మంటతో పాటు గొంతు తడి ఆరిపోవడంతో ఉపశమనం పొందడానికి తరచుగా మంచి నీళ్లు తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలామంది లారీ డ్రైవర్లు వాహనాలు నిలిపేసి తమ లారీల టైర్లు కాలిపోతున్నాయా అని చూసుకున్నారు. ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోకుండా రసాయన డ్రమ్ములను తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి' అని లంకెలపాలెం ఏలేరు కాలువ సమీపంలోని ఓ సంస్థ వద్ద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఆర్. విశ్వనాథం పేర్కొన్నారు. 'రసాయనం లీకేజీతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడ్డాం. నా భార్య ప్రస్తుతం గర్భిణి కావడడంతో ఆందోళనకు గురయ్యాను. దుర్వాసన కారణంగా ఇంటి తలుపులు, కిటికీలు పూర్తిగా మూసేసుకున్నాం. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దుర్వాసన వస్తూనే ఉంది. తొలుత ఫార్మాసిటీ కాలుష్యం అనుకున్నాం. ఇటువంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి' అని లంకెలపాలెం గ్రామస్థుడు కె.కిరణ్ కోరారు.



రసాయనం పడిన ప్రాంతాన్ని మట్టి వేసి కప్పిన దృశ్యం

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# వైసీపీ నేతలు భూ దందా

## హరిపురంలో భారీ వెంచర్ వేసిన అధికార పార్టీ పెద్దనేత

- ప్రధాన రహదారికి, లేఅవుట్‌కు మధ్యలో ముగ్గురు రైతుల జిరాయితీ భూమి
- రోడ్డు కోసం రైతుల భూమిపై కన్ను

- పూర్వ నుంచీ ఈ భూమిలో నుంచి రహదారి ఉందంటూ స్థానిక వైసీపీ నేతలు ప్రచారం
- రైతులు హక్కు పత్రాలను చూపించినా పట్టించుకోని వైనం
- జేసీకి ఫిర్యాదు.. న్యాయస్థానంలో తెల్చుకోవాలని సలహా
- ఫిబ్రవరిలో కోర్టులో పిటిషన్... స్టేటస్ కో జారీ
- తాజాగా జిరాయితీ భూమిలో నుంచి రోడ్డు నిర్మాణం
- ఎక్స్‌కవేటర్ ముందు బైఠాయించిన రైతులు
- న్యాయస్థానం నుంచి హక్కు పత్రాలు తేవాలని హుకుం జారీ చేసిన ఎస్ఐ
- అప్పటి వరకు రోడ్డు పనులు ఆపొద్దని హెచ్చరిక

అనకాపల్లి, ఏప్రిల్ 9:

రాంబిల్లి మండలం వెంకటాపురంలో ఆదివారం భూవివాదం చోటుచేసుకుంది. తమకు చెందిన జిరాయితీ భూమిలో నుంచి రహదారి వేయడానికి వీలులేదని భూహక్కుదారులు, అది జిరాయితీ భూమి కాదు.. పూర్వ నుంచీ వున్న రహదారి అంటూ మరో వర్గం వారు (అధికార పార్టీ నాయకులు) వాదించుకున్నారు. తరువాత ఆరు నూరైనా సరే రోడ్డు నిర్మిస్తామంటూ అధికార పార్టీ నాయకులు ఎక్స్‌కేటర్‌తో పనులు చేపట్టబోగా.. భూహక్కుదారులు దాని ముందు బైఠాయించారు. సమాచారం అందుకున్న రాంబిల్లి పోలీసులు అక్కడకు చేరుకుని.. భూమిపై హక్కుకు సంబంధించి న్యాయస్థానం నుంచి కొత్తగా ఆదేశాలు తెచ్చుకోవాలని, అంతవరకు పనులు ఆపొద్దని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి బాధిత రైతులు తెలిపిన వివరాలిలా వున్నాయి.

**వివరాల్లోకి వెళ్తే......**

రాంబిల్లి మండలం హరిపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 4/7లో కిల్లాడ అప్పలనాయుడుకి 41 సెంట్లు, కిల్లాడ నాయుడుకి 41 సెంట్లు, కిల్లాడ అప్పారావుకి 42 సెంట్లు.. వెరసి మొత్తం 124 ఎకరాల భూమి ఉంది. ఈ



సంఘటనా స్థలంలో పోలీసులు



ఎక్స్‌కవేటర్ ముందు బైఠాయించిన రైతులు

భూమికి వెనుక వైపున అధికార పార్టీకి చెందిన పెద్ద నాయకులు సుమారు 30 ఎకరాల్లో ఇళ్ల స్థలాల లేఅవుట్ వేస్తున్నారు. కానీ ప్రధాన రహదారి నుంచి ఈ లేవుట్‌కు రోడ్డు సదుపాయం లేదు. అప్పలనాయుడు, నాయుడు, అప్పారావులకు చెందిన జిరాయితీ భూమిలో నుంచే రోడ్డు వేసుకోవాలి తప్ప మరో మార్గం లేదు. దీంతో సదరు పెద్ద నాయకులు పావులు కదిపారు. వెంకటాపురం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులతో (వాస్తవంగా ఈ భూమి హరిపురం రెవెన్యూ పరిధిలో ఉన్నప్పటికీ వెంకటాపురం గ్రామానికి ఆనుకొని ఉంది) మంతనాలు జరిపారు. హరిపురం సర్వే నంబరు 4/7లో గల 124 ఎకరాల భూమి పూర్వ నుంచీ రహదారిగా వుందంటూ వీరు ప్రచారం చేయడం మొదలుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న జిరాయితీ భూమి యజమానులు తమ వద్ద వున్న పట్టాదారు పాస్‌పుస్తలను చూపించారు. కిల్లాడ అప్పలనాయుడుకు పట్టాదారు ... మిగతా 8వ పేజీలో

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# వైసీపీ నేతలు భూ దందా

... 5వ పేజీ తరువాయి

పాసు పుస్తకం నంబర్ 708 ప్రకారం 41 సెంట్లు, కిల్లాడ నాయుడుకు పట్టాదారు పాసుపుస్తకం నంబర్ 709 ప్రకారం 41 సెంట్లు, కిల్లా అప్పారావుకు పట్టాదారు పాస్‌బుక్ నంబరు 83 ప్రకారం 42 సెంట్ల భూమి వుంది. అడంగల్ కూడా వీరిపేర్లతోనే ఉంది. అయినాసరే వైసీపీ నాయకులు ఇది రహదారే అంటూ వాదించడం మొదలుపెట్టారు. ఈ వివాదం జాయింట్ కలెక్టర్ వరకు వెళ్లింది. న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవాలని జేసీ సలహా ఇచ్చారు. దీంతో భూ హక్కుదారులు ముగ్గురూ కలిసి ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన విశాఖపట్నం కోర్టుని ఆశ్రయించారు. నంబరు 16/2023తో అదే నెల 14వ తేదీన కోర్టులో కేసు రిజిస్టరైంది. న్యాయస్థానం 'స్టాటస్ కో' ఇచ్చినట్టు ఫిర్యాదుదారులు చెబుతున్నారు. గత నెల 9వ తేదీన మొదటి వాయిదా జరిగింది. తదుపరి వాయిదా ఈ నెల 17వ తేదీన ఉంది. ఈ అంశం కోర్టు పరిధిలో వుండగా.. వైసీపీ నాయకులు ఆదివారం ఎక్స్‌కవేటర్‌తో జిరాయితీ భూమిలో నుంచి రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న భూ యజమానులు అప్పలనాయుడు, నాయుడు, అప్పారావు అక్కడకు వచ్చి ఎక్సకవేటర్ ముందు బైఠాయించారు. కొద్దిసేపటికి రాంబిల్లి ఎస్‌ఐ దీనబంధు పోలీసు సిబ్బందితో చేరుకున్నారు. రోడ్డు నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకున్నారంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులు తమ వద్ద వున్న పట్టాదారు పాస్‌పుస్తకాలు, కోర్టు జారీ చేసిన స్టేటస్ కో ఆర్డర్ కాపీలని చూపించారు. అయినాసరే ఎస్‌ఐ పట్టించుకోకుండా, భూమి హక్కుకు సంబంధించి కోర్టు నుంచి తాజాగా ఉత్తర్వులు తీసుకురావాలని, అంతవరకు రోడ్డు నిర్మాణ పనులను ఆపకూడదని హెచ్చరించారు. దీంతో రైతులు ఆవేదన చెందుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. మధ్యాహ్నం మూడు గంటల తరువాత వైసీపీ నాయకులు ఎక్స్‌కవేటర్‌తో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి

## మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు



నక్కపల్లి : ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ మరో ఐదేళ్లు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని 175 స్థానాల్లో ను గెలిపించుకుని జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు కోరారు. ఆదివారం ఆయన నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేసిన ఘనత ఒక్క జగనన్నకే దక్కిందన్నారు. గతంలో తాను టీడీపీలో ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు కూడా ఎన్నికల హామీలు ఈ విధంగా అమలు చేయలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కరోనా కష్టకాలంలో ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ప్రజల కోసం ప్రకటించిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. ఎన్నికలు మరో ఏడాదిలో జరగబోతున్నాయన్నారు.

ప్రభుత్వం మారితే సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. సచివాలయ సేవలు అటకెక్కుతాయన్నారు. ఇంటికి తెచ్చి ఇస్తున్న పింఛను కోసం మళ్లీ పంచాయతీలు, ఉద్యోగుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. అవ్వాతాతలు నెల నెలా ఇచ్చే పింఛను కోసం రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. ఈ పరిస్థితి రాకూడదంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ల ప్రారంభం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో వచ్చేది తెదేపా ప్రభుత్వమేనని, ఆ వెంటనే అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి పేదలందరికీ రూ.5లకే నాణ్యమైన భోజనం అందజేస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. పిసినికాడలో గురువారం కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలతో పాలన సాగుతోందన్నారు. నీతి, నియమాలు పక్కన పెట్టి ప్రభుత్వ ఆస్తులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. నిత్యావసర సరకుల ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రం అప్పులపాలవుతుండగా వైకాపా నేతల ఆస్తులు మాత్రం పెరుగుతున్నాయన్నారు. ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పట్టాలు ఎక్కించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. నాయకులు శ్రీను, బాల, అప్పారావు, లక్ష్మణరావు, గోవిందరావు, గణేష్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సతీష్, రాంబాబు, నాయుడు పాల్గొన్నారు.

నెహ్రూచౌక్ (అనకాపల్లి): తుమ్మపాల పంచాయతీ గవరపేట, ఇందిరానగర్, తారకరామ కాలనీలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ పాలనలో గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయన్నారు. ఈ నాలుగేళ్లలో తుమ్మపాల గ్రామంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు మంత్రి అమర్‌నాథ్ సిద్ధమా అని సవాల్ విసిరారు. చక్కెర కర్మాగారం ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టాలని మంత్రి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు కొణతాల శ్రీనివాసరావు, బాబీ, గోవిందరావు, కాశీ, గణేష్, శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీలా గోవింద సత్యనారాయణ

# రహదారి పనులు అడ్డుకున్న రైతులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని హరిపురంలో అధికారపార్టీ నాయకులు దౌర్జన్యంగా తమ భూముల్లో రహదారి నిర్మిస్తున్నారంటూ రైతులు ఆదివారం అడ్డగించారు. సర్వే నంబరు-4/7లో తమకు 1.20 ఎకరాలు ఉందని కిల్లాడ అప్పారావు, కిల్లాడ నాయుడు, కిల్లాడ అప్పలనాయుడు తెలిపారు. చెరువు పక్క నుంచి కొండ వైపు నాయకుల భూములోకి తమ భూముల మీదుగా రహదారి నిర్మిస్తుండటంపై రైతులు, వారి కుటుంబ సభ్యులు పనులు అడ్డుకున్నారు. ఇది వివాదాస్పదం కావడంతో ఏఎస్ఐ కృష్ణ అక్కడకు చేరుకున్నారు. రహదారి నిర్మించే స్థలం గతంలో 52 మంది రైతులు కొండకు జీవాలను మేతకు తోలుకెళ్లేందుకు మినహాయించుకున్నారని సర్పంచి కిల్లాడ తాతబ్బాయి చెప్పారు. గతంలో ఆ భూమిని ముగ్గురు రైతుల పేరుతో పాసుపుస్తకాలు మంజూరు చేయించుకుని తమదని అడ్డుకుంటున్నారని వివరించారు. ఆ రైతులకు ఇచ్చిన పాసుపుస్తకాలను కలెక్టర్ రద్దు చేశారని ఆయన అన్నారు. పోలీసుల పహరా మధ్య



హరిపురంలో పొక్లెయిన్‌తో రహదారి పనులు

తమ భూమిలో దౌర్జన్యంగా రహదారిని నిర్మిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు మంజూరు లేకుండానే ఆ రహదారిని నిర్మిస్తుండటం గమనార్హం. రహదారి పూర్తయితే మండల పరిషత్తు నిధులు అడుగుదామని ఉన్నామని సర్పంచి తాతబ్బాయి చెప్పారు. ఆ రహదారిలో వైకాపా నాయకుల భూములు లేవని కేవలం కొండకు వెళ్లేందుకు, రైతుల కోసం నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ABN ఆంధ్రజ్యోతి

# కలాసీల ఆందోళనకు జనసేన మద్దతు

**అచ్యుతాపురం, ఏప్రిల్ 9:** దుప్పేట్ డెకార్స్ కలాసీలకు తాము పూర్తి మద్దతునిస్తున్నామని జనసేన ఎలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్ అన్నారు. ఆదివారం కలాసీలు చేస్తున్న ధర్నాకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ నాయకులు తమ పార్టీ నాయకుడిపై కక్ష సాధించడానికి సెజ్ నిర్వాసిత కూలీల పొట్టలను కొడుతున్నారన్నారు. కర్మాగారం యాజమాన్యం కూడా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ కలాసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. కలాసీలు సంయమనం పాటించి శాంతియుతంగా ఆందోళన చేయాలని అప్పటికీ పరిష్కారం కాకపోతే తాను నేరుగా ఉద్యమంలోకి దిగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బైలపూడి శ్రీరామదాసు, జనరెడ్డి శ్రీనివాసరావు, మోటూరు శ్రీవేణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము పాల్గొన్నారు.



పెదకలవలాపల్లిలో జనవాణి నిర్వహిస్తున్న విజయకుమార్

## జనసేన బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి : సుందరపు

**రాంబిల్లి, ఏప్రిల్ 9:** జనసేన పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పెదకలవలాపల్లిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వప్పం నూకన్నదొర ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన పలువురు నాయకులతో కలిసి గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం వైసీపీకి చెందిన 7వవార్డు మెంబరు రావి కొత్తకృష్ణ, ఎలమంచిలి అప్పారావు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బైలపూడి శ్రీరామ్‌దాసు, బోదవల్లి ప్రసాద్, పైల రాము నాయుడు, రాలం సోమునాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

**మునగపాక:** వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని గంటవానిపాలెంలో ఆదివారం నిర్వహించిన జనవాణిలో ఆయన మాట్లాడుతూ, అచ్యుతాపురం నుంచి అనకాపల్లి వరకూ రోడ్డు మరమ్మతులు కూడా చేయించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలు పట్టవని, ఆయనకు వ్యాపారాలే ముఖ్యమన్నారు. వైసీపీ నాయకులు ఇంటింటికి స్టిక్కర్లు అంటించుకోవడంపైనే దృష్టి పెట్టారని, వీరికి ప్రజా సమస్యలు పట్టవని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పైల అప్పలనాయుడు, జనప రెడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురామ్, కాళ్ల చంద్రమోహన్ పాల్గొన్నారు.

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

## ■ సబ్బవరంలో తెదేపా నిరసన

సబ్బవరం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలకు నిరసిస్తూ తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆదేశాల మేరకు సోమవారం సబ్బవరం విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేయనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మినాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని విద్యుత్తు వినియోగదారులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. బండారు హాజరవుతారని ఆయన తెలిపారు.

Date : 10/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ఆంధ్రజ్యోతి

# శంకరంలో ఉద్రిక్తత

» ఇంటి నిర్మాణాన్ని సర్పంచ్ భర్త అడ్డుకోవడంతో ఘర్షణ

» వైసీపీలో వర్గాల ఆధిపత్య పోరు

**అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 9:** అనకాపల్లి మండలం శంకరంలో ఆదివారం రాత్రి అధికార వైసీపీలో రెండు వర్గాలు ఘర్షణకు దిగాయి. గ్రామంలోని ఒక వర్గానికి చెందిన వ్యక్తి జగనన్న లేఅవుట్‌లో ఇంటి నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించాడు. దీంతో ఆగ్రహం చెందిన సర్పంచ్ భర్త పసుపులేటి రామకృష్ణ అక్కడ పనిచేస్తున్న ఎక్స్‌కవేటర్, కూలీలను భయ భ్రాంతులకు గురిచేసి నిర్మాణ పనులను నిలిపివేయించాడు. పనులు నిలిచిపోవడంతో రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం మొదలైన ఘర్షణ చినికి చినికి ఊరంతా పాకింది. రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. సర్పంచ్ భర్త పసుపులేటి రామకృష్ణ ఇళ్ల నిర్మాణాలు ప్రోత్సాహించాల్సింది పోయి అడ్డుకోవడంతోపాటు ఇబ్బందులకు గురి చేస్తుండడమే ఈ గొడవకు ప్రధాన కారణాలని స్థానికులు వాపోతున్నారు. అలాగే కొండను ఆక్రమించి 25 మందికి నకిలీ ఎల్‌పీసీలతో సర్పంచ్ వర్గానికి చెందిన వారు ఇళ్లు నిర్మిస్తున్నారని, ఈ విషయమై ఆరు నెలలుగా స్పందనలో ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. సర్పంచ్ వర్గీయులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా వేరే వర్గం చెందిన వారు పట్టించుకోవడం లేదని, కానీ అవతల వర్గం వారు ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేసిన లేఅవుట్‌లో నిర్మాణాలు చేపడుతున్న సర్పంచ్ భర్త అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు.

ఈ కారణంగా గ్రామంలో గొడవలకు కారణమని వారంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



శంకరంలో గొడవ పడుతున్న ఇరువర్గాలు

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# పేటసూదిపురం చెరువులో మట్టి తవ్వకాలు

- శనివారం రాత్రి మిషన్లతో తవ్వి, ట్రాక్టర్లతో తరలింపు
- చెరువు గట్టును కూడా తవ్వేశారు..
- పట్టించుకోని అధికారులు



పేటసూదిపురం పెద్ద చెరువులో మట్టిని తవ్విన దృశ్యం

**ఎస్. రాయవరం, ఏప్రిల్ 9:** మండలంలోని పేటసూదిపురం పంచాయతీకి చెందిన పెద్ద చెరువులో మట్టి అక్రమంగా తరలిపోతున్నది. శనివారం అర్ధరాత్రి మిషన్ల సాయంతో చెరువులో మట్టిని పలుచోట్ల తవ్వి ట్రాక్టర్లు, లారీలతో తరలించారు. మట్టిని తరలించేందుకు సర్వసిద్ధి గ్రామం వైపు చెరువు గట్టును కూడా తవ్వేశారు. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. మట్టి తవ్వకానికి ఎటువంటి అనుమతులు లేకుండానే దర్జాగా రవాణా చేశారు. చెరువులో తవ్వకాలు జరుగుతుండగా ఎస్.రాయవరం గ్రామానికి చెందిన కొందరు గమనించి, అర్ధరాత్రి తవ్వకాలు ఏంటి? అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అన్ని అనుమతులు ఉన్నాయని, లేకుండా చెరువులో ఎలా తవ్వకాలు చేస్తామంటూ చెప్పి, తప్పించుకున్నారు. నిజానికి ఈ చెరువులో మట్టి తవ్వడానికి అనుమతులు లేవు. అధికారులు స్పందించి చెరువులో అనధికారికంగా మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మట్టిని తరలించేందుకు చెరువు గట్టును తవ్వేసిన దృశ్యం

## ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు

**చిన్నారావు, ఇరిగేషన్ ఏఈ**

పేటసూదిపురం పెద్ద చెరువులో మట్టి తవ్వకాలకు ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. చెరువులో అక్రమంగా మట్టిని తవ్వినట్టయితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. అనుమతులు లేకుండా చెరువులో మట్టి తవ్వకాలు చేపడుతున్న వారిపై చర్యలు చేపడతాం.

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

epaper.eenadu.net

# మహిళా సర్పంచిపై యువకుల దాడి



గాయపడిన సర్పంచి రాజేశ్వరి

గొలుగొండ, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం కంఠారం సర్పంచి బిడిజాన రాజేశ్వరిపై గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఆదివారం దాడి చేశారు. తాగునీటి మోటారు పాడై మూడు రోజులు అవుతున్నా ఎందుకు స్పందించలేదని ప్రసన్న, చిరంజీవి, కుమార్ సర్పంచిని ప్రశ్నించారు. మరమ్మతుకు పంపామని ఆమె చెప్పినా వినకుండా.. దురుసుగా వచ్చి చేయి చేసుకున్నారు. సర్పంచి నుదుటిపై గాయం కావడంతో ఆసుపత్రికి తరలించారు. దాడికి పాల్పడిన యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నారాయణరావు చెప్పారు.

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# మందుబాబులకు అడ్డాగా సామాజిక భవనం

**చోడవరం, ఏప్రిల్ 9 :** పట్టణంలోని ఎడ్లవీధి రామ మందిరం వెనుక ఉన్న సామాజిక భవనం మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఈ భవనంలో గతంలో అంగన్వాడీ కేంద్రం నడిచేది. కేంద్రం అక్కడనుంచి తరలిపోవడంతో అప్పటి నుంచి భవనం ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఈ భవనాన్ని మందుబాబులు, అసాంఘిక శక్తులు తమ అడ్డాగా మార్చుకుని, పగలు రాత్రి తేడా లేకుండా మందు తాగడంతో పాటు వీధిలో నుంచి వెళ్లే వారిపట్ల వెకిలి చేష్టలకు పాల్పడడం, వేధించడం వంటి ఘటనలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందుబాబుల ఆగడాలు భరించలేని స్థానికులు ఈ భవనానికి ఉన్న ప్రహరీని సొంత ఖర్చులతో ఎత్తు చేశారు. అయినప్పటికీ గోడను పగలగొట్టి మరీ మందుబాబులు భవనాన్ని తమ కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. పోలీసులు స్పందించి భవనంలో జరుగుతున్న అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



మందుబాబుల అడ్డాగా మారిన సామాజిక భవనం

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# కళ్లమంటలు... ఉక్కిరిబిక్కిరి

- లారీ నుంచి రసాయనాల లీక్‌తో ఆందోళన
- అందిన సమాచారంతో అధికారులు అప్రమత్తం

సాక్షి, అనకాపల్లి: జేఎస్ ఫార్మాసిటీలో మైలాన్ పరిశ్రమకు తరలిస్తున్న ప్రమాదకరమైన రసాయన పదార్థం(థియో ఫినాల్) లీక్ అవ్వడంతో సమీప ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. పరవాడ మండలం లంకెలపాలెం ఏలేరు కాలువ సమీపంలో గడువు తీరిన థియో ఫినాల్ విష వాయువు వ్యాన్‌లోని డ్రమ్ముల నుంచి లీక్ అయ్యింది. దీంతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. ఒక్కసారిగా కళ్ల మంటలు రావడంతో లంకెలపాలెం పరిసర ప్రజలు, ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. వ్యాన్‌లో లీకైన డ్రమ్ములను అధికారులు గుర్తించి, ఆ రసాయనాన్ని వేరే డ్రమ్ముల్లోకి మార్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కారణమైన వారిపై అధికారులు చర్యలు చేపట్టారు. అయితే విషవాయువు ఎక్కడనుంచి వస్తుందో తెలుసుకునేందుకు సుమారు 2 గంటల సమయం పట్టింది. సంస్థ నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు ఇబ్బంది పడ్డారు.

Date: 10/04/2023, Edition: Anakapalle

సాక్షి

# సర్పంచ్‌పై దౌర్జన్యం



సర్పంచ్ రాజేశ్వరి నుదుటిపై గాయం తగిలిన దృశ్యం

గొలుగొండ: కంఠారం సర్పంచ్ బిడిజాన రాజేశ్వరిపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు దౌర్జన్యం చేయడంతో ఆమె నుదుటపై గాయమైంది. రెండు రోజుల కిందట ఇదే గ్రామంలో తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. ఈ బోరు మోటారును సర్పంచ్ భర్త మల్లేశ్వరరావు రిపేరు నిమిత్తం నర్సీపట్నం తీసుకువెళ్లారు. బోరుకు ఎందుకు మోటారు ఏర్పాటు చేయలేదని ఇదే గ్రామానికి చెందిన ఆర్. ప్రసన్నకుమార్, కుమార్, చిరంజీవి అనే యువకులు మద్యంమత్తులో ఆదివారం మధ్యాహ్నం సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి ఇంటికి వెళ్లి దౌర్జన్యం చేశారు. ఈ సమయంలో సర్పంచ్‌ను యువకులు బలంగా తోయడంతో ఆమె నేలపై పడిపోయారు. మోటారు మరమ్మతులకు ఇచ్చామని, మరమ్మతులు పూర్తయిన తరువాత ఏర్పాటు చేస్తామని చెప్పినా వారు వినలేదని సర్పంచ్ తెలిపారు. తనపై దౌర్జన్యం చేసిన యువకులపై గొలుగొండ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆమె చెప్పారు.

Date: 10/04/2023, Edition: Anakapalle

ఈనాడు
epaper.eenadu.net

# రెండు కార్లు ఢీ.. అయిదుగురికి గాయాలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం జాతీయ రహదారిపై దుద్దుకూరు శివారులో ముందు వెళ్తున్న కారును మరో కారు వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో అయిదుగురికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. ఏలూరుకు చెందిన ముగ్గురు కారులో గౌరీపట్నం నిర్మలగిరి మేరీమాత ఆలయానికి వస్తున్నారు. అదే సమయానికి విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్తున్న మరో కారు వెనుక నుంచి ముందున్న వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో విశాఖపట్నం వెళ్తున్న కారులోని ఆరుగురు ప్రయాణికులు ఉండగా, అయిదుగురికి గాయాలయ్యాయి. వీరంతా విజయవాడలో అమ్మవారిని దర్శించుకుని తిరిగెళ్తున్నారు. క్షతగాత్రులను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్సై శ్రీహరిరావు అన్నారు.

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

epaper.eenadu.net

## యువతి అదృశ్యంపై కేసు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రోలుగుంట మండలం కొండపాలెం గ్రామానికి చెందిన ఓ యువతి (20) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గోవిందరావు చెప్పారు. ఈ నెల 25న తల్లితో కలిసి నర్సీపట్నం స్టేట్‌బ్యాంకుకు వచ్చిందని, అక్కడి నుంచి కనిపించకుండా పోయిందన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## కబేళాకు తరలిస్తున్న ఆవుల పట్టివేత

దమ్మపేట, న్యూస్‌టుడే: ఆవులను అక్రమంగా కబేళాకు తరలిస్తున్న ముగ్గురిపై ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆదివారం కేసు నమోదు చేశారు. దేవరపల్లి మండలం వాకపల్లికి చెందిన పెంటకోట అప్పలనాయుడు అనకాపల్లి సంతలో 9 ఆవులను, ఓ దూడను కొనుగోలు చేసి లారీలో జనగాం తరలిస్తున్నారు. మండలంలోని పట్వారిగూడెం సమీపంలో వాహన తనిఖీలో ఎస్సై శ్రావణ్‌కుమార్ వీటిని గుర్తించి ఆవులను స్వాధీనం చేసుకున్నారు. వాకపల్లికి చెందిన డ్రైవర్ సేనాపతి సూరిబాబు, సీతారాంపురానికి చెందిన క్లీనర్ మెల్లి మరియన్న, ఆవులను తరలిస్తున్న అప్పలనాయుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Date : 10/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

epaper.eenadu.net

## విద్యుత్తు ఉపకేంద్రాల ఎదుట నేడు ధర్నా

మాకవరపాలెం, గొలుగొండ, బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీల పెంపు, అప్రకటిత కోతలను నిరసిస్తూ మాకవరపాలెంలోని ఉప కేంద్రం ఎదుట సోమవారం ధర్నా చేయనున్నట్లు తెదేపా నాయకులు అల్లు రామునాయుడు పేర్కొన్నారు. గొలుగొండలో విద్యుత్తు ఉప కేంద్రం ఎదుట చేపట్టనున్న ధర్నాకు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు హాజరవుతారని తెదేపా మండల అధ్యక్షుడు అప్పలనాయుడు పేరొకన్నారు. వడ్డాదిలోనూ ధర్నా నిర్వహించనున్నట్లు తెదేపా చోడవరం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు తెలిపారు.

Date : 10/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )

సాక్షి

# జాలంపల్లిలో రెండు పూరిళ్లు దగ్ధం

• రూ.2 లక్షల ఆస్తి నష్టం



బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తదితరులు

మాడుగుల: మండలంలో జాలంపల్లి ఎస్సీ కాలనీలో శనివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధం అయ్యాయి. సుమారు 2 లక్షల రూపాయలు మేర ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన బుంగా పార్వతి, డోంకా దేముడమ్మ, పూరిల్లు పూర్తిగా కాలిపోయాయి. ఇరువురు బాధితులు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. ఇంట్లో నిత్యావసర వస్తువులు, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ జి. దారమల్లేశ్వరి, చిన్ని సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు దృష్టికి తీసుకొచ్చారు. ఆయన ఆదేశాల మేరకు బాధితులకు 25 కిలోలు చొప్పున బియ్యం, నిత్యావసర వస్తువులు, దుస్తులతో పాటు సర్పంచ్ దారమల్లేశ్వరి చిన్ని సొంత నగదును బాధితులకు ఆదివారం అందజేశారు. ఆర్ఐ నాగేశ్వరావు, వీఆర్వో సంఘటన స్థలాన్ని సందర్శించి ఆస్తి నష్టం వివరాలు సేకరించారు.

Date: 10/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# హాస్టల్ వార్డెన్ నిర్వాకంపై ఆందోళన



వార్డెన్‌పై ఆరోపణలు చేసిన తల్లిదండ్రులు



వార్డెన్‌ను నిలదీస్తున్న తల్లిదండ్రులు

- విద్యార్థినుల తల్లిదండ్రుల నిలదీత

**చోడవరం రూరల్:** మండలంలోని గోవాడలో వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం వార్డెన్ నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థినులు తమ తల్లిదండ్రులతో కలసి ఆదివారం ఆందోళన చేపట్టారు. వసతి గృహ నిర్వాహకురాలు తమకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, పాచిపోయిన అన్నాన్ని వడ్డిస్తుందని, ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని విద్యార్థినులు ఆరోపించారు. వంట గదికి వెళ్తే తన చేతిపై వేడిపప్పు వేశారని, మానిన గాయాన్ని ఒక విద్యార్థిని చూపింది. రాత్రి వేళల్లో బయట నుంచి మగపిల్లలు హాస్టల్‌లోకి ప్రవేశిస్తున్నారని, వార్డెన్‌కు చెబితే తమను ఎగతాళి చేస్తున్నారని వాపోయారు.

తమ తల్లిదండ్రులకు ఈ విషయాలు చెబితే తమపైనే నిందలు వేయడమే గాకుండా మరుసటి రోజు నుంచి వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చిన వార్డెన్ పలకా పార్వతిని విద్యార్థినుల తల్లిదండ్రులు పి.అప్పన్న, ఎం.వరలక్ష్మి, పి.లక్ష్మి తదితరులు నిలదీశారు. గోడకుర్చీ వేయించడం, మోకాళ్లపై నడిపించడం, కొట్టడం, దుర్భాషలాడడం వంటి కఠిన శిక్షలు ఎలా వేస్తారని ఆగ్రహించారు. తాను ఎటువంటి తప్పు చేయలేదని వార్డెన్ బదులిచ్చారు. అయినప్పటికీ ఆమెపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ఈనాడు
epaper.eenadu.net

# ఎర్ర చెరువులో అనధికారికంగా చేపల వేట

**కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే:** కొత్తూరులో పంచాయతీ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఎర్ర చెరువులో కొందరు వ్యక్తులు అనధికారికంగా వేట సాగిస్తూ నాలుగు వాహనాల్లో చేపలను తరలించారని స్థానికులు శనివారం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 613/2లో 16.77 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. నాలుగేళ్లుగా చెరువులో కొందరు వ్యక్తులు చేపల పెంపకం చేస్తున్నారు. వీరి వెనుక కొందరు వైకాపా నాయకులు ఉండటంతో అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మునగపాకకు చెందిన కొందరు వ్యక్తులు ఇక్కడ చేపల సాగు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.



వ్యాన్‌లో చేపల తరలింపు

## పంచాయతీకి సంబంధం లేదు

ఎర్ర చెరువును ఎవరికీ లీజుకు ఇవ్వలేదు. పంచాయతీ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న చెరువులోనే అనధికారికంగా చేపల పెంపకం, రవాణా జరుగుతుంటే అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులదే. పంచాయతీ పాలకవర్గానికి, మాకు ఎటువంటి సంబంధం లేదు.

– సప్పారపు లక్ష్మీప్రసన్న, సర్పంచి, కొత్తూరు

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# గెలిచాం.. ఏం లాభం?

## విప్ ఎదుట సర్పంచుల అసంతృప్తి



గోవాడలో జరిగిన సర్పంచుల సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ తదితరులు

**చోడవరం, న్యూస్‌టుడే:** పార్టీ అధికారంలో ఉంది కదా గెలిస్తే గ్రామానికి అభివృద్ధి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవచ్చని సంబరపడ్డాం.. అది కాస్తా పోయి నీరసమొచ్చింది.. ఎందుకు గెలిచాంరా బాబూ.. అనుకుంటున్నాం.. మీరేమో పోస్ట్ లిఫ్ట్ చేయరు. అధికారులేమో మా మాట వినరు.. ఇక సచివాలయం సిబ్బంది అయితే చెప్పాల్సిన పనే లేదు.. సిబ్బంది మమ్మల్ని లెక్క చేయడం లేదు. ఇదీ మా పరిస్థితి అంటూ సర్పంచులు తమ ఆవేదన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముందు వెళ్లగక్కారు.

శనివారం గోవాడలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడువాక వెంకట సత్యారావు ఆధ్వర్యంలో సర్పంచుల సమావేశం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు అధ్యక్షతన జరిగింది. సాయంత్రం అయిదు గంటలకు ప్రారంభమైన సమావేశం అర్ధరాత్రి 12 గంటల వరకు జరిగింది. నియోజకవర్గంలో నాలుగు మండలాల సర్పంచులతో విప్ ధర్మశ్రీ విడివిడిగా సమావేశమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రోలుగుంట, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల సర్పంచులతో సమావేశమైన ఆయన శనివారం రాత్రి చోడవరం మండల సర్పంచులతో భేటీ అయ్యారు. సర్పంచుల అందరితోనూ మాట్లాడించారు. వారి మనోభావాలు తెలుసుకున్నారు. వెంకన్నపాలెం, ముద్దుర్తి, నర్సయ్యపేట, చోడవరం పంచాయతీ నాయకుల్లో విభేదాలు, మనస్పర్థలు, నాయకత్వ సమస్యలతో పార్టీలో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడింది. మిగిలిన గ్రామాలలో నెలకొన్న గ్రూపు తగాదాల విషయంలో విప్ కలుగజేసుకుని ఐక్యత కుదర్చాలని కొందరు కోరారు. మరి కొందరు సర్పంచి నుంచి పార్లమెంట్ సభ్యుడి వరకు ఒకే పార్టీ అధికారంలో ఉండటం చాలా గొప్ప విషయమని, పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అమలు చేయడం బాగుందని చెప్పుకొచ్చారు. మాలో కాస్త అసంతృప్తి ఉన్నా మేమంతా మీ వెనుక ఉంటామంటూ భరోసా ఇచ్చారు. ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ ఇక ఎలాంటి ఇబ్బందులుండవన్నారు. మా పరిధి, మా పరిస్థితి అర్థం చేసుకోవాలని సూచించారు. సమష్టిగా పనిచేద్దామని చెప్పారు. నాయకులు బొడ్డేడ సూర్యనారాయణ, చందు రాంబాబు, బండి శ్రీను, పల్లా నర్సింగరావు, దొడ్డి వెంకట్, సర్పంచులు పాల్గొన్నారు. సమావేశానికి ముద్దుర్తి, జి.జగన్నాథపురం సర్పంచులు హాజరు కాలేదు. వీరితోపాటు విప్ స్వగ్రామమైన అంబేరుపురం సర్పంచి కూడా సమావేశానికి డుమ్మా కొట్టడం చర్చనీయాంశమైంది.

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# 'సమస్యలను విస్మరించిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి'



గంటవానిపాలెంలో పర్యటిస్తున్న విజయకుమార్ తదితరులు

**మునగపాక, న్యూస్‌టుడే:** సమస్యలను విస్మరించి పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయకుమార్ పిలుపునిచ్చారు. గంటవానిపాలెంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరశురామ్ ఆధ్వర్యంలో ఆదివారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు. విజయకుమార్, జనపరెడ్డి శ్రీనివాసరావు ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎలమంచిలి నియోజకవర్గంలో రాక్షసపాలన సాగుతోందన్నారు. అప్పలనాయుడు, చంద్రమోహన్, రాము, వేణి, రాందాసు, సోమునాయుడు, ప్రసాదు, వీర పాల్గొన్నారు.

**రాంబిల్లి:** ప్రజల్లో జనసేనకు ఆదరణ పెరుగుతోందని విజయకుమార్ పేర్కొన్నారు. వై.లోవలో ఆదివారం రాత్రి జనవాణి కార్యక్రమం నిర్వహించారు. పెదకలవలాపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు రావి కృష్ణ జనసేన పార్టీలో చేరారు. నాయకులు భైలపూడి రాందాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, పప్పల నూకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

✤ సెజ్‌లో కలాసీలుగా ఉపాధి పొందుతున్న ముఠా కార్మికుల సమస్యను రసూల్ డెకర్ పరిశ్రమ యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని విజయకుమార్ డిమాండు చేశారు. కలాసీల ఆందోళన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే కన్నబాబురాజు చెప్పినట్లు యాజమాన్యం వ్యవహరించడం సరికాదన్నారు. సీఐటీయూ నాయకులు రాము, కలాసీల ప్రతినిధులు పాల్గొన్నారు.

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# హామీలు అమలు చేయని జగన్

- టీడీపీ నాయకులు పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు
- నేడు విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలు



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, ఏప్రిల్ 9:** ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన జగన్ ముఖ్యమంత్రి కాగానే వాటిని మరిచిపోయారని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరుసార్లు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదన్నారు. ప్రభుత్వ పాలనా తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలపై మోయలేని విధంగా విద్యుత్ చార్జీలు పెంచారని, ఇందుకు నిరసనగా సోమవారం నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు కొలుకులూరి విజయ్‌బాబు, ఇత్తంశెట్టి రాజు, దిన్‌బాబు, దొడ్డి శ్రీను, బాబూరావు, కరణం రవి పాల్గొన్నారు.

Date: 10/04/2023, Edition: ANAKAPALLI (ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# అభివృద్ధి చేయకుండా స్టిక్కర్లు ఎందుకు ?

## మాజీ ఎమ్మెల్యే రామానాయుడు

**మాడుగుల, ఏప్రిల్ 9 :** వైసీపీ నాయకులు అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఇంటింటికి స్టిక్కర్లు అంటించడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. ఆదివారం ఆయన మాడుగులలోని మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్పితే ఏం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ఉన్నప్పటికీ రోడ్లపై వాహనాలు కాదు కదా కనీసం మనుషులు కూడా నడవలేని దుస్థితి ఉందన్నారు.రోడ్లు నిర్మించాలని ఎం.కోటపాడులో ప్రజలు నిరసన వ్యక్తం చేసినా... వైసీపీ నాయకులకు సిగ్గు లేదన్నారు. నిజంగా అభివృద్ధి జరిగి ఉంటే జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంతో హడావిడి చేస్తూ ప్రతి ఇంటికి జగన్ స్టిక్కర్లు ఎందుకని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వంలో లేనివిధంగా వైసీపీ ప్రభుత్వం ఒక్కో రైతుకి 2 లక్షల 32 వేల రూపాయలు అప్పు చూపిస్తుందన్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, బీసీ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి లెక్కల కాశీబాబు, నానాజీ ఉన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# క్యాన్సర్, కరోనా కంటే చంద్రబాబే డేంజర్

- సెల్ఫీలతో సెల్ఫ్ డబ్బా మానుకో చంద్రబాబు
- నాడు మీ ప్రభుత్వంలో..నేడు మా పాలనలో అభివృద్ధిపై సెల్ఫీలకీ రెడీ
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి వ్యాఖ్యలు

సాక్షి, విశాఖపట్నం: క్యాన్సర్, కరోనాల కంటే చంద్రబాబే హానికరమని..ఆయన కారణంగానే రాష్ట్రానికి అనేక సమస్యలు వచ్చాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. రాష్ట్ర ప్రజలంతా సీఎం వై.ఎస్ జగన్‌ను సొంత బిడ్డలా ఆదరిస్తుంటే..అది తట్టుకోలేకపోతున్న చంద్రబాబు పిచ్చి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నిజానికి ఆనాడు ప్రత్యేక హోదాను తుంగలోకి తొక్కిన క్యాన్సర్ గడ్డ ఎవరు? చంద్రబాబు కాదా? ముడుపుల కోసం పోలవరం ప్రాజెక్టు పనులను నాశనం చేసింది చంద్రబాబు కాదా? పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌లో ఉండే అవకాశం ఉన్నా ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి, రాత్రికి రాత్రి పారిపోయి వచ్చింది ఎవరు? చంద్రబాబు కాదా? ఆలా ఆంధ్ర రాష్ట్ర ప్రజల లక్షల కోట్ల ఆస్తిని హైదరాబాద్‌లో వదిలి వచ్చిన క్యాన్సర్ గడ్డ చంద్రబాబు అని విమర్శించారు. ఆదివారం మద్దిలపాలెం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోంది. జగనన్నే మా భవిష్యత్తు నినాదంతో వైఎస్సార్‌సీపీ సైనికులు గడగడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధిని వివరిస్తున్నారన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేసి దేశంలోనే ఎక్కడా లేని విధంగా మహిళల భద్రతకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తోందని కొనియాడారు. అలాగే మహిళలపై నేరాల విచారణకు 13 ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసిందన్నారు. వీటి ద్వారా రాష్ట్రంలో 3,143 కేసుల్లో వారం రోజుల్లోపే విచారణ పూర్తి చేశారు. 60 రోజుల లోపు విచారణ పూర్తైన కేసులు చూస్తే.. 2021లో 91.69%, 2022లో 88.79%, 2023లో 94.74% కేసుల విచారణ 60 రోజుల్లో పూర్తయ్యాయన్నారు. అదే చంద్రబాబు హయాంలో 60 రోజులలోపు విచారణ పూర్తయిన కేసులు 12.88% శాతం కూడా లేవన్నారు.

## అభివృద్ధిపై సెల్ఫీలకు రెడీ

నాడు మీ ప్రభుత్వంలో..నేడు మా పాలనలో అభివృద్ధిపై సెల్ఫీలకీ రెడీనా చంద్రబాబు అని వరుదు కల్యాణి సవాల్ విసిరారు. గ్రామాల్లో సచివాలయాలు, జగనన్న కాలనీ, విలేజ్ క్లినిక్, అర్బన్ హెల్త్ క్లినిక్‌లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల వద్ద సెల్ఫీ దిగుదాం ..మార్పు ప్రజలే చెబుతారన్నారు. సెల్ఫీలతో సెల్ఫ్ డబ్బా కొట్టడం మానుకో చంద్రబాబు..సీఎం జగనన్న పూర్తి చేసిన టిడ్కో ఇళ్ల దగ్గర చంద్రబాబు సెల్ఫీ దిగడం ఏంటని ప్రజలు నవ్వుతున్నారన్నారు. ఐదేళ్ల టీడీపీ ప్రభుత్వంలో 3.13 లక్షల ఇళ్లు కట్టిస్తానన్న చంద్రబాబు 50 శాతం కూడా పూర్తి చేయని విషయం గుర్తుచేశారు.. అదే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత, వాటి పనులు పూర్తి చేసి, ఇప్పటికే 50 వేల ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చాం. రెండు నెలల్లో మరో 40 వేల ఇళ్లు నిరుపేదలకు ఇవ్వబోతున్నాం. మొత్తంగా 1.30 లక్షల టిడ్కో ఇళ్లు ప్రజలకు ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా, 21.25 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ఈరోజు ఏకంగా 17 వేలకు పైగా జగనన్న కాలనీలు.. కొన్ని చోట్ల ఏకంగా ఊళ్ల నిర్మాణమే జరుగుతోందన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్‌ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

## టీడీపీ హయాంలోనే ఏరులై పారిన మద్యం

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 43 వేలకు పైగా బెల్టు షాప్‌లు, వైన్‌షాప్‌ల దగ్గర 4500 పర్మిట్‌రూమ్‌లు ఉంటే... మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటినీ రద్దు చేశామన్నారు. మద్యం షాపులను కూడా మూడో వంతు తగ్గించిన విషయం గుర్తుచేస్తున్నానన్నారు. చంద్రబాబు హయాం నాటి 2018-19తో 2021-22 పోలిస్తే లిక్కర్ అమ్మకాలు 27.54శాతం, బీర్ల అమ్మకాలు 70శాతం తగ్గాయన్నారు. మా ప్రభుత్వాన్ని, సీఎంను విమర్శించే హక్కు టీడీపీ మహిళా వీర'అనిత'కు లేదని వరుదు కల్యాణి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రీజనల్ మహిళా అధ్యక్షురాలు బి.పద్మావతి, విశాఖ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కృపాజ్యోతి, ముఖ్యనేతలు అల్లంపల్లి రాజుబాబు, పేర్ల విజయచందర్, బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

Date: 10/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam District), Page: 7
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# 11న చలో విజయవాడ

**సీతంపేట:** దేశంలో, రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు పెరిగాయని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ ధ్వజమెత్తారు. అంబేడ్కర్ భవన్‌లో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో దళితులు, ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దేశం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని మార్చేయడానికి కుట్రలు సాగుతున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 11న దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని.. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కల్యాణరావు మాట్లాడుతూ దేశంలో దళితులు ఇంకా అంటరానితనం, అణచివేత, దాడులకు గురవుతూనే ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం అమలు బాధ్యత కలెక్టర్, పోలీస్ అధికారులదే అన్నారు. భీమ్‌సేన వ్యవస్థాపకుడు రవిసిద్ధార్థ, సీపీఎం నాయకులు కుమార్, సీపీఐ ప్రతినిధి చంద్రశేఖర్, కేవీపీఎస్ నాయకులు టి.చిరంజీవి, సుబ్బన్న, రాజు, బీహెచ్‌పీఎస్ నాయకులు జి.రాంబాబు, ఎం.సత్యనారాయణ, జి.కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు జి.వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్**

Date: 10/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు అరెస్ట్

**తగరపువలస:** భీమిలి నేరెళ్లవలస కాలనీ, ప్రభుత్వ మహిళా పాలిటెక్నికల్ కళాశాల సమీపంలో ఆదివారం గంజాయి సేవిస్తున్న మేరుగు సతీష్ అనే రౌడీషీటర్, కుప్ప రాజేష్ అనే వెల్డర్‌ను భీమిలి సీఐ కె.లక్ష్మణమూర్తి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రమణ, సిబ్బంది కలిసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి 900 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. భీమిలి ఎగువపేటకు చెందిన వీరిద్దరు ఇప్పటికే గంజాయికి బానిసలుగా మారారన్నారు. ఎస్ఐ తాతారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Date: 10/04/2023, Edition: Visakhapatnam (Bheemili), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## 20 కిలోల గంజాయి స్వాధీనం

**ఎంవీపీకాలనీ:** కృష్ణానగర్ సింహాద్రి హాస్పటల్ సమీపంలో ఓ ఇంట్లో 20 కిలోల గంజాయి పట్టుబడింది. విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ నార్కోటిక్ టీం పోలీసులు ఆదివారం రాత్రి దాడులు చేసి ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముంచంగిపుట్టు మండలం బారాడ గ్రామానికి చెందిన చిన్నా అనే వ్యక్తితో పాటు అతని తమ్ముడు, బావ మరిది, బిహార్‌కు చెందిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును మహారాణిపేట పోలీసులకు అప్పగించారు.

Date: 10/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam East), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# మంగళగిరిలో 'ఐపీజీ' బాధితులు 700 మందికిపైనే!

## రెట్టింపు ఆదాయం పేరుతో రూ.కోట్ల దోపిడీ

## సైబర్ క్రైమ్ విభాగాన్ని, పోలీసుల్ని ఆశ్రయించిన బాధితులు

**మంగళగిరి:** సైబర్ మోసగాళ్ల ఐపీజీ రెంట్ యాప్ ఉచ్చులో మంగళగిరికి చెందిన 700 మందికిపైగా చిక్కి విలవిల్లాడుతున్నారు. పెట్టుబడికి వారం రోజుల్లో రెట్టింపు ఆదాయం వస్తుందని ఆశ చూపడంతో వీరు కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి మోసపోయారు. వీరు సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు రెండురోజుల కిందట పట్టణ పోలీసులను ఆశ్రయించారు. ప్రారంభంలో ఒకరిద్దరుగా ఉన్నప్పుడు పెట్టిన పెట్టుబడికి రెట్టింపు డబ్బులు తిరిగి ఇచ్చిన యాప్ నిర్వాహకులు తరువాత క్రమంగా చెల్లింపులు నిలిపేశారు. నిదానంగా ముఖం చాటేసిన నిర్వాహకులు ఫోన్ లిఫ్ట్ చేయక పోగా యాప్‌లోను సమాధానం చెప్పకపోవడం, ఐపీజీ రెంట్ కామ్ యాప్‌ను సైతం మూసేయడంతో పెట్టుబడిదారులు మోసపోయామని గ్రహించారు. తొలుత కిషోర్‌కు అతడి స్నేహతుడు ఐపీజీ యాప్ లింక్ పంపారు. తన స్నేహితులు చాలామంది ఆ యాప్‌లో పెట్టుబడి పెట్టారని, మంచి ఆదాయం వస్తుందని అతడు చెప్పడంతో కిషోర్ ఆ యాప్‌లో నమోదు చేసుకున్నారు. మొదట రూ.800 పెట్టుబడి పెట్టగా వారానికి రూ.1,600 ఆదాయం వచ్చింది. రెండుమూడుసార్లు పెట్టుబడికి రెట్టింపు ఆదాయం రావడంతో కిషోర్ తన స్నేహితులకు యాప్ లింక్ పంపి రెట్టింపు ఆదాయం గురించి చెప్పారు. కిషోర్ స్నేహితులు, బంధువులతోపాటు చైన్‌లింక్‌గా మారి ఒక్క మంగళగిరిలోనే 700 మందికిపైగా ఈ యాప్‌లో నమోదు చేసుకున్నారు. రూ.800, రూ.1,200 నుంచి రూ.లక్ష, రూ.2 లక్షలు, రూ.5 లక్షలు.. ఇలా శక్తిమేర పెట్టుబడులు పెట్టారు. మార్చి నెలాఖరు కావడంతో యాప్ ఆఫర్ ప్రకటించిందని చెప్పి రూ.30 వేలు పెట్టుబడి పెట్టినవారికి అదనంగా ఆదాయంతోపాటు వారం రోజులకు వడ్డీ రూ.27 వేలు కలిపి రూ.80 వేలు వస్తాయని ఆశచూపారు. దీంతో పలువురు ఎక్కువ సొమ్ము యాప్‌లో పెట్టుబడి పెట్టారు. బాధితుల్లో అత్యధికంగా మహిళలున్నారు. వారం రోజుల తర్వాత మోసగాళ్లు యాప్‌ను మూసేయడంతో కిషోర్ ఆన్‌లైన్‌లో సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశారు. మరికొందరు బాధితులతో కలిసి ఈ నెల 7వ తేదీన పట్టణ పోలీసులను ఆశ్రయించారు. బాధితులు తమకు ఫిర్యాదు చేసినట్లు పట్టణ సీఐ బి.అంకమ్మరావు చెప్పారు. సైబర్ క్రైమ్ కావడంతో దర్యాప్తు చేయాల్సిందిగా సైబర్ క్రైమ్‌కు అప్పగించామని తెలిపారు.

Date: 10/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 3
Source : https://epaper.sakshi.com/

సాక్షి

చిన్నారులపై లైంగిక దాడులు జరగడానికి, పెరగడానికి దారితీస్తున్న చైల్డ్ పోర్నోగ్రఫీ జోలికి వెళ్తే జైలుకు వెళ్లడం ఖాయం. చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించి వీడియోలు, ఫొటోలను పోస్టు చేసినా, షేర్ చేసినా, చివరికి వీక్షించినా కూడా నేరమే. ఐదేళ్ల పాటు ఊచలు లెక్కబెట్టాల్సిందే. ఇంటర్‌నెట్‌తో పాటు సోషల్ మీడియాలో చైల్డ్ పోర్నోగ్రఫీపై కన్నేసి ఉంచడానికి 'నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్ (ఎన్‌సీఎంఈసీ)' పనిచేస్తోంది. పిల్లలపై లైంగిక నేరాలకు సంబంధించి వీడియోలు, ఫొటోల (చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్- సీఎస్ఏఎం)ను, వాటి గురించి సెర్చ్ చేస్తున్నవారు, వీక్షిస్తున్నవారిని కనిపెట్టడానికి అత్యాధునిక సాఫ్ట్‌వేర్స్ వినియోగిస్తోంది. వారు గుర్తించిన వివరాల ఆధారంగానే గత వారం హైదరాబాద్‌లో ఐదుగురిపై కేసులు నమోదయ్యాయి. - సాక్షి, హైదరాబాద్



# వాటి జోలికెళ్తే.. ఐదేళ్లు జైలుకే!

## చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలు, ఫొటోల పోస్టింగ్, షేరింగ్‌తోపాటు చూడటమూ నేరమే

### ఎన్‌సీఎంఈసీ ఆధ్వర్యంలో..

అమెరికాకు చెందిన యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ 1984 జూన్ 13న ఎన్‌సీఎంఈసీ ఏర్పాటు చేసింది. వర్జీనియాలోని అలెగ్జాండ్రియాలో ప్రధాన కార్యాలయం ఉన్న ఈ స్వచ్ఛంద సంస్థ.. ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలను విస్తరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని ప్రపంచవ్యాప్తంగా నిషేధించిన తర్వాత ఎన్‌సీఎంఈసీ చర్యలు ముమ్మరమయ్యాయి. ఆన్‌లైన్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీ వేగంగా పెరుగుతోందని ఎన్‌సీఎంఈసీ గుర్తించింది. ఒక్క భారత్‌లోనే ప్రతి 40 సెకన్లకు ఒక వీడియో క్యాప్చర్ అవుతోందని అంచనా వేసింది. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) గణాంకాల ప్రకారం.. 2021లో భారత్ నుంచే 25 వేలకుపైగా చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన వీడియోలు, చిత్రాలు ఇంటర్‌నెట్‌లో అప్‌లోడ్ అయ్యాయి.

### ఆధునిక టెక్నాలజీతో పటిష్ట నిఘా..

చైల్డ్ పోర్నోగ్రఫీ కంటెంట్‌ను గుర్తించడానికి ఎంసీఎంఈసీ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లు వాడుతూ ఆయా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ కంటెంట్‌ను, సెర్చింగ్‌ను గుర్తించడానికి కొన్ని కీవర్డ్స్‌ను రూపొందించింది. ఫలితంగా ప్రపంచంలో ఎవరైనా ఇంటర్‌నెట్‌లో, సోషల్ మీడియాలో చైల్డ్ పోర్నోగ్రఫీ కంటెంట్ గురించి సెర్చ్ చేసినా, వీక్షించినా, డౌన్‌లోడ్ చేసినా, అప్‌లోడ్ చేసినా.. వారు వినియోగించిన కంప్యూటర్/ల్యాప్‌టాప్/ఫోన్‌ల ఐపీ అడ్రస్‌లను సాఫ్ట్‌వేర్ గుర్తిస్తుంది. ఈ వివరాలను ఎన్‌సీఎంఈసీ క్రోడీకరించి ఆయా దేశాలకు చెందిన నోడల్ ఏజెన్సీలకు అందిస్తుంది. మనదేశంలో జాతీయస్థాయిలో హోంశాఖ ఆధీనంలోని ఎన్‌సీఆర్‌బీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. దీనికి అందిన వివరాలను రాష్ట్ర స్థాయి దర్యాప్తు సంస్థలకు పంపిస్తుంది. రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులు ఈ వివరాలను సంబంధిత బాధ్యులు నివసించే ప్రాంత సైబర్ క్రైమ్ పోలీసులకు పంపిస్తారు. వారు కేసులు నమోదు చేసి, ఐపీ అడ్రస్‌ల ఆధారంగా నిందితులను గుర్తించి.. అరెస్టు చేయడం/ నోటీసులివ్వడం వంటి చర్యలు చేపడతారు.

### స్మార్ట్‌ఫోన్లతో పెరిగి.. కొవిడ్‌తో విజృంభించి..

విస్తృతమైన ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి పోర్న్‌సైట్లను చూసే అవకాశం పెరగడంతో చాలా మంది బానిసగా మారుతున్నారు. కోవిడ్ లాక్‌డౌన్, ఆ తర్వాతి సమయంలో ఈ ధోరణి మరింత పెరిగిందని నిపుణులు చెప్తున్నారు. చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించి దేశంలో 2018లో 44 కేసులు, 2019లో 103 కేసులు నమోదుకాగా.. 2020 నాటికి ఈ సంఖ్య 738కి, 2021లో 969కి పెరగడం గమనార్హం. జరుగుతున్న ఉదంతాల్లో కనీసం ఒక శాతం కూడా పోలీసు రికార్డుల్లోకి ఎక్కి కేసులుగా మారట్లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

**బాగా చదువుకున్నవారూ నిందితుల్లో:** చైల్డ్ పోర్నోగ్రఫీ ఆరోపణలపై గత ఏడాది హైదరాబాద్‌లో 23 మందిపై కేసులు నమోదయ్యాయి. వీరిలో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. పోలీసులు నిందితులతోపాటు కుటుంబ సభ్యులకూ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇటీవల నోటీసులు అందుకున్న వారిలో వ్యాపారులు, చిరుద్యోగులు కూడా ఉన్నారు.

### అన్నిరకాలా నష్టం

పోర్నోగ్రఫీకి బానిస అవుతున్నవారు అన్నిరకాలా నష్టపోతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు చెప్తున్నారు. ఇంటర్‌నెట్‌లో ఉండే పోర్న్‌తో పాటే వైరస్‌లు ఉంటాయని.. ఆ వైరస్‌లను పంపే ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను హ్యాక్ చేసి తమ ఆధీనంలోకి తీసుకుంటారని వివరిస్తున్నారు. ఇలా వ్యక్తిగత సమాచారం, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్‌కార్డులు, ఇతర వివరాలూ హ్యాకర్లకు చేరి నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

### విదేశాల్లో సర్వర్ల కారణంగా..

అసభ్య, అశ్లీల వెబ్‌సైట్లపై ఫిర్యాదులు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం వాటిని నిషేధించి బ్లాక్ చేయిస్తోంది. కానీ వాటి నిర్వాహకులు వెబ్‌సైట్ పేరులో స్వల్ప మార్పులు చేసి మరో వెబ్‌సైట్‌గా అందుబాటులోకి తెస్తున్నారు. వాటిపై ఫిర్యాదులు వచ్చి చర్యలు తీసుకునేవరకు ఇంటర్‌నెట్‌లో ఉంటున్నాయి. ఈ తరహా వెబ్‌సైట్లను హోస్ట్ చేస్తున్న సర్వర్లన్నీ విదేశాల్లో ఉన్నవే. వాటిపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉండటం లేదు.

### నిరూపితమైతే ఐదేళ్ల జైలు

చైల్డ్ పోర్నోగ్రఫీ అత్యంత హేయమైన నేరం. దీన్ని ప్రపంచవ్యాప్తంగా నిషేధించారు. దీనికోసం ఎవరు సెర్చ్ చేసినా, వీడియోలు, ఫొటోలను చూసినా నేరమే. దీన్ని బ్రౌజ్ చేసిన వారి సమాచారం ఎప్పటికప్పుడు మాకు అందుతుంది. వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్‌లోని 67-బీ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తాం. ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ వేస్తాం. కోర్టులో నేరం నిరూపితమైతే మొదటిసారి నేరం చేసిన వారికి గరిష్ఠంగా ఐదేళ్లు, రెండోసారి అయితే ఏడేళ్ల వరకు శిక్ష పడుతుంది. ఒకవేళ బాధితులు నేరుగా వచ్చి ఫిర్యాదు చేస్తే.. పోక్సో యాక్ట్ కింద కూడా కేసులు నమోదవుతాయి. దోషిగా తేలితే జీవిత ఖైదు పడే ఆస్కారం ఉంది.

– గజరావ్ భూపాల్, సంయుక్త పోలీసు కమిషనర్, సీసీఎస్, హైదరాబాద్

Date: 10/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 14
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# మసాజ్ సెంటర్లపై కన్ను

ప్రతి సెంటర్ నుంచి నెలవారీ మామూళ్లు వసూలు

- కమిషనరేట్‌లో ఓ పోలీసు అధికారి తీరిది
- నెలనెలా వసూలు చేస్తున్నట్టు పోలీసు వర్గాల్లో ప్రచారం
- నగరంలో 300కి పైగా మసాజ్ సెంటర్లు

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

నగర పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఒక అధికారి మసాజ్ సెంటర్లపై కన్నేశారు. గతంలో తాను పనిచేసిన చోట వీటిపై పూర్తిస్థాయి అవగాహన ఏర్పడడంతో దందాకు తెరతీసిన ఆ అధికారి ఇప్పటికీ నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారని పోలీసు వర్గాల్లోనే విస్తృత ప్రచారం జరుగుతోంది. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం సమాచారం ఉన్నప్పటికీ చర్యలకు సాహసించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



నగరంలో ఒక పోలీస్ అధికారికి మసాజ్ సెంటర్లు ఆదాయవనరులుగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఆయన కీలకమైన పోలీస్‌స్టేషన్‌లో పనిచేసినపుడు మసాజ్ సెంటర్లపై ఏర్పడిన అవగాహన ఆదాయ మార్గంగా మారిందని, సెంటర్లలో లొసుగులను గుర్తించి, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేసి, డబ్బులు గుంజేవారని పోలీస్ అధికారులే చెబుతున్నారు. తర్వాత ఆయన బదిలీపై వెళ్లిపోయినప్పటికీ, తనకు అనుకూలంగా ఉండే ఇద్దరు కానిస్టేబుళ్ల సహాయంతో ఈ దందాను కొనసాగిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

నగరంలో 300కి పైగా మసాజ్ సెంటర్లున్నాయి. వీటిలో కొన్నింటిలో క్రాస్ జెండర్ మసాజ్‌లు, వ్యభిచారం లాంటి వ్యవహారాలు సాగుతున్నాయనే ఆరోపణలున్నాయి. థాయ్‌లాండ్, కేరళ, గోవా తదితర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వారితో మసాజ్ పేరుతో వ్యభిచారం చేయిస్తున్నట్టు తెలిసింది. ఇటీవల ఢిల్లీలోని ఓ మసాజ్ సెంటర్‌లో వ్యభిచార రాకెట్ గుట్టురట్టవడంతో నగరంలోని మసాజ్ సెంటర్లపై పోలీసులు దృష్టి సారించారు. ఈ దాడుల్లో మసాజ్ గురించి అవగాహన లేని యువతులు పనిచేస్తున్నట్టు, మరికొన్ని కేంద్రాల్లో కండోమ్స్ లభ్యమవడంతో చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా నిర్వాహకులను పిలిచి, నిబంధనలు, పాటించాల్సిన జాగ్రత్తలు, ఉల్లంఘించిన వారిపై తీసుకునే చర్యలు, శిక్షలపై వివరించారు. తర్వాత కొన్నాళ్లకు పోలీస్ కమిషనరేట్‌లో కీలకమైన పోస్టింగ్‌లో పనిచేసి, ప్రస్తుతం నగరంలోనే లూప్‌లైన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఓ అధికారి తన వసూళ్ల పర్వాన్ని తిరిగి ప్రారంభించారు. ఒక్కో మసాజ్ సెంటర్ స్థాయిని బట్టి నెలనెలా రూ.పది వేలు చొప్పున వసూలు చేస్తున్నట్టు పోలీస్ అధికారులే చెబుతున్నారు. ఇందుకు గతంలో తాను పనిచేసిన పోలీస్‌స్టేషన్‌లోని సిబ్బందినే వినియోగిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

**మసాజ్ సెంటర్ల నిబంధనలివీ...**

బ్యూటీషియన్ అండ్ కాస్మోటిక్ సెక్టార్ కింద బ్యూటీపార్లర్లు, స్పాలు, మసాజ్ సెంటర్లు, రిలాక్స్ సెంటర్లు, వెల్‌నెస్ సెంటర్లు, హెల్త్‌క్లబ్ పేర్లతో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం వీటిలో క్రాస్ జెండర్ మసాజ్ చేయకూడదు. పురుషులకు ... మిగతా 6వ పేజీలో

Date: 10/04/2023, Edition: Visakhapatnam, Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

## మసాజ్ సెంటర్లపై కన్ను

... 5వ పేజీ తరువాయి

, మహిళలకు వేర్వేరు సెక్షన్లు ఏర్పాటుచేయడంతోపాటు లోపలికి వచ్చివెళ్లే మార్గాలు కూడా వేర్వేరుగా ఉండాలి. వారికి టాయ్‌లెట్లు, బాత్‌రూమ్‌లు వేర్వేరుగా ఏర్పాటు చేయడంతో పాటు లోపలి నుంచి ద్వారాలు ఉండకూడదు. సెంటర్‌లోకి అడుగుపెట్టినవారికి ప్రతీదీ కనిపించేలా అద్దాలను మాత్రమే ఏర్పాటుచేయాలి. పది మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉంటే వారందరికీ ఐడీకార్డులు, మహిళా భద్రత కోసం ప్రత్యేక మానిటరింగ్ సెల్ అందుబాటులో ఉంచాలి. ప్రతి సెంటర్‌లో ఫిజియోథెరపిస్ట్ లేదా ఆక్యుపేషనల్ థెరపీలో డిగ్రీ, డిప్లొమో, సర్టిఫికెట్ కోర్సు చేసిన వారిని నియమించుకోవాలి. ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకూ మాత్రమే తెరిచి ఉంచాలి. సెంటర్‌కు వచ్చే వినియోగదారులకు అందించే సేవలను వీడియో రికార్డ్ చేసేలా సీసీ కెమెరాలను ఏర్పాటుచేయడంతోపాటు కనీసం మూడునెలలు ఫుటేజీ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి.

Date: 10/04/2023, Edition: Visakhapatnam, Page: 6
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి



రైటర్లే డ్యూటీలు కేటాయిస్తున్న వైనం

# సెంట్రీ.. నామమాత్రమే!

- పోలీస్‌స్టేషన్లలో రాత్రి నిఘా అంతంతే...
- స్టేషన్‌లో నిందితులు ఉన్నా ముందు జాగ్రత్తలు సున్నా
- ఫోర్త్‌టౌన్ ఉదంతంతో స్టేషన్ సెంట్రీ విధులపై చర్చ
- పట్టించుకోని ఉన్నతాధికారులు

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

**నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో రాత్రి సెంట్రీ నామమాత్రంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టేషన్ అధికారులు, రాత్రి గస్తీ ఇన్‌ఛార్జిగా వ్యవహరించే అధికారి దీనిపై దృష్టి సారించకపోవడంతో సెంట్రీ వ్యవస్థ గాడి తప్పిందంటున్నారు. ఫోర్త్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఈనెల ఏడున తెల్లవారుజామున నిందితుడు పరారవడంతో రాత్రి సెంట్రీలోని లొసుగులు వెలుగులోకి వచ్చాయి.**

పోలీస్ కమిషనరేట్ పరిధిలో 23 పోలీస్‌స్టేషన్లున్నాయి. వాటిలో రాత్రి పూట భద్రతతోపాటు నిందితులు, అనుమానితులు ఎవరైనా స్టేషన్‌లో ఉంటే తప్పించుకోకుండా రాత్రి సెంట్రీ పేరుతో సిబ్బందికి బాధ్యతలు అప్పగిస్తారు. ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఒక సెక్షన్ ఇన్‌ఛార్జితోపాటు ముగ్గురు సెంట్రీ సిబ్బంది ఉండాలి. సెక్షన్ ఇన్‌ఛార్జి రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకూ, సెంట్రీ సిబ్బంది రాత్రి పది గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకూ ప్రతి మూడు గంటలకు ఒకరు చొప్పున మూడు షిఫ్టుల్లో విధుల్లో ఉండాలి. ఏదైనా కేసులో నిందితులను అరెస్టు చేసినప్పటికీ కోర్టులో హాజరుపరచడానికి అవకాశం లేనప్పుడు, రాత్రి పూట పోలీసు తనిఖీల సందర్భంగా పట్టుబడిన అనుమానితులు, ఏదైనా ఫిర్యాదుపై తీసుకువచ్చిన వ్యక్తులను స్టేషన్‌లో ఉంచినప్పుడు వారు తప్పించుకోకుండా స్టేషన్‌లోని సెక్షన్ ఇన్‌ఛార్జితోపాటు సెంట్రీ విధుల్లో ఉన్నవారు కాపలా కాయాల్సి ఉంటుంది. ఉదయం ఏడు గంటలకు వచ్చే మరో సెక్షన్ ఇన్‌ఛార్జికి వారిని అప్పగించాల్సి ఉంటుంది. రాత్రి పూట సెంట్రీ సిబ్బంది సక్రమంగా విధుల్లో ఉంటున్నారా? లేదా? అనేదానితోపాటు స్టేషన్‌లో ఉంచిన నిందితులు ఎలా ఉన్నారనేదానిని ఎప్పటికప్పుడు రాత్రి గస్తీ ఇన్‌ఛార్జిగా వ్యవహరించే అధికారి తనిఖీ చేయాలి. దీనివల్ల సెంట్రీ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతోపాటు, స్టేషన్‌లోని నిందితులు తప్పించుకుని వెళ్లిపోయేందుకు అవకాశం ఉండదు. కానీ నగరంలో స్టేషన్ సెంట్రీ దీనికి పూర్తి విరుద్ధంగా మారింది. స్టేషన్ హౌస్ అధికారిగా వ్యవహరించే సీఐ దీనిపై దృష్టిపెట్టకుండా సిబ్బందికి డ్యూటీలు వేసే బాధ్యతను రైటర్లకు అప్పగించేస్తున్నారు. దీనివల్ల తమకు అనుకూలంగా ఉన్నవారికి ఒకలా, తమతో విభేదించేవారికి మరోలా డ్యూటీలు వేస్తున్నారు. ఈ క్రమంలో రాత్రి సెంట్రీ డ్యూటీలకు మహిళా సిబ్బందిని, గర్భిణులను కూడా వేస్తున్నారు. నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఈనెల ఏడున ... మిగతా 6వ పేజీలో

Date: 10/04/2023, Edition: Visakhapatnam, Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# సెంట్రీ.. నామమాత్రమే!

... 5వ పేజీ తరువాయి

జరిగిన గంజాయి నిందితుడు బేడీలతో స్టేషన్ నుంచి తప్పించుకున్న ఉదంతానికి అక్కడి రైటరే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెంట్రీగా ఒక మహిళా కానిస్టేబుల్, అందులోనూ గర్భిణీకి డ్యూటీ వేయడం రైటర్ పనితీరుకి అద్దంపడుతోంది. స్టేషన్‌లో 32 మంది పురుష సిబ్బంది ఉండగా, ఆ బాధ్యతలను గర్భిణీకి అప్పగించడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తున్నాయి. అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోనూ పరిస్థితి ఇలాగే ఉందని, విషయం ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

Date: 10/04/2023, Edition: Visakhapatnam, Page: 6
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి




"పగలంతా నేరాలు, ఘోరాల దర్యాప్తుల్లో తలమునకలై ఉంటాను. ఇంటికి చేరుకున్నాక... ఆ ఒత్తిడిని వదిలించుకోవడానికి నేను సృష్టించుకున్న కళా ప్రపంచంతో మమేకమైపోతాను" అంటారు **సీమా అల్వా**. మధ్యప్రదేశ్‌లోని ఖంద్వాలో అదనపు ఎస్పీగా పని చేస్తున్న సీమ గీసిన చిత్రాలు ఆలయాల నుంచి, రాజ్‌భవన్ వరకూ... ఎన్నో గోడలను అలంకరించాయి. అంతర్జాతీయంగానూ ప్రశంసలు అందుకున్నాయి. ఈ మధ్యే పూర్తిగా తన పెయింటింగ్స్‌తో తొలి ప్రదర్శన నిర్వహించిన సీమ రంగుల ప్రయాణం గురించి ఆమె మాటల్లోనే...

# ఇది పోలీస్ చిత్రసీమ



### యునిసెఫ్ అభినందన...

### అది నా బాధ్యత...

Date: 10/04/2023, Edition: Visakhapatnam, Page: 9
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# విద్యార్థిని పొట్టనపెట్టుకున్న రుణయాప్ వేధింపులు



నవీన్‌కుమార్

ధర్మవరం, న్యూస్‌టుడే: అప్పుల బాధ ఆ ఇంటిని వెంటాడింది. అది తట్టుకోలేక గతంలో తండ్రి ఆత్మహత్య చేసుకుంటే.. ఇప్పుడు రుణ యాప్‌ల బెదిరింపులకు కుమారుడు బలవన్మరణం చెందాడు. ఈ ఘటన శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో చోటుచేసుకుంది. పట్టణంలోని వైఎస్సార్ కాలనీకి చెందిన కప్పల నవీన్‌కుమార్ (24) ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. నవీన్‌కుమార్ తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయంలో ఎంసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇటీవలే ఇంటికి వచ్చారు. నెల కిందట లోన్ యాప్ ద్వారా రూ.50 వేల అప్పు తీసుకున్నారు. వడ్డీతో సహా చెల్లించారు. ఇంకా చెల్లించేది ఉందని యాప్ నుంచి ఫోన్లు చేసి బెదిరిస్తుండటంతో స్నేహితులు, బంధువుల వద్ద అప్పు చేసి మొత్తం రూ.14 లక్షలు చెల్లించారు. అయినప్పటికీ యాప్ నిర్వాహకుల నుంచి ఫోన్లు ఆగలేదు. సమస్యను తల్లి ముత్యాలమ్మకు తెలిపారు. ఇల్లు విక్రయించైనా రుణ యాప్ వేధింపుల నుంచి బయటపడదామని కుమారుడికి ఆమె ధైర్యం చెప్పారు. చేనేత పనులు చేసే నవీన్‌కుమార్ తండ్రి ఎనిమిదేళ్ల కిందట అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ముత్యాలమ్మ కూలీ పనులు చేస్తూ కుమారుడిని చదివిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో లేని సమయంలో నవీన్‌కుమార్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ధర్మవరం రెండో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Date : 10/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# ఆపదలో చిన్నారులు

## విభిన్న సమస్యలతో చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్‌కు భారీగా ఫోన్లు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'మా నాన్న ప్రతిరోజూ తాగి వచ్చి కొడుతున్నాడు. ఎవరికైనా చెబుదామంటే భయమేస్తోంది. అడ్డు వస్తే అమ్మను కొడుతున్నాడు. ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు. కాపాడండి సార్. ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయే మార్గాన్ని చూపించండి'

...ఇదీ అనకాపల్లి ప్రాంతానికి చెందిన ఓ చిన్నారి చైల్డ్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి వ్యక్తం చేసిన ఆవేదన.

'పదో తరగతి చదువుతున్నా. అప్పుడే పెళ్లి చేస్తామంటున్నారు. వద్దని ఎంత చెప్పినా వినడం లేదు. బాగా చదువుకోవాలన్నది నా ఆశ. ఇంట్లో వాళ్లు మాత్రం అంగీకరించడం లేదు. పెళ్లి చేస్తే చచ్చిపోతాను. మీరే కాపాడండి. హాస్టల్‌లో ఉండైనా చదువుకుంటాను'

...ఇదీ నర్సీపట్నం ప్రాంతానికి చెందిన బాలిక నుంచి చైల్డ్‌లైన్‌కు వచ్చిన మరో ఫిర్యాదు.

- గడిచిన ఏడాది సాయం కోసం 573 మంది కాల్
- బాల్య వివాహాలు, లైంగిక, శారీరక వేధింపులు
- బలవంతంగా బెగ్గింగ్ చేయించడం, పనిలో చేర్పించడంపై ఫిర్యాదులు
- విద్య, వైద్య సాయం కోసం అభ్యర్థన

ఈ తరహా సమస్యలతో పలువురు చిన్నారులు చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కు ఫోన్లు చేస్తున్నారు. బాల్య వివాహం, గృహహింస, వేధింపులు, ఆకలితో పస్తులు ఉంచడం వంటి సమస్యలపై చిన్నారులు ఈ నంబర్‌కు ఫోన్ చేస్తున్నారు. ఆయా ఫిర్యాదులపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

### చైల్డ్ లైన్ ఉద్దేశం ఏమిటి?

ఆపదలో వున్న చిన్నారులకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా చైల్డ్‌లైన్ 1098 నంబర్‌ను నిర్వహిస్తున్నాయి. ఇది టోల్ ఫ్రీ నెంబర్. ఆపదలో వున్న చిన్నారులకు తక్షణ సాయం అందించే ఉద్దేశంతో ఈ వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఈ నంబర్‌కు కాల్ చేస్తే ముందు చెన్నైలోని రీజనల్ సెంటర్‌కు వెళుతుంది. పిల్లలు చెప్పే వివరాలను బట్టి ఆయా జిల్లాల అధికారులకు ఫోన్ కలుపుతారు.

### ఈ సమస్యలతో ఫోన్లు..

చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్‌కు బాల్య వివాహాలకు సంబంధించి, తరువాత విద్య వైద్య సహాయం కోసం ఎక్కువగా చిన్నారులు ఫోన్లు చేస్తున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని, కుటుంబ సభ్యులు పట్టించు కోవడం లేదంటూ ఫిర్యాదు చేస్తున్నారు. అలాగే, చైల్డ్ బెగ్గర్స్‌గా వుంటున్న ఎంతోమంది ... మిగతా 8వ పేజీలో

### తక్షణ సహాయాన్ని అందిస్తున్నాం..



చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ వచ్చిన వెంటనే వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు యత్నిస్తున్నాం. ఇందుకోసం పోలీస్, తదితర ప్రభుత్వ శాఖల సహాయాన్ని తీసుకుంటున్నాం. పది మంది సిబ్బంది ప్రస్తుతం పనిచేస్తున్నాం. అలాగే, మరో 150 మంది వరకు వలంటీర్లు మాతో కలిసి పనిచేస్తున్నారు. ఈ చైల్డ్‌లైన్‌ను విశాఖ జిల్లాలో సీడ్ అనే స్వచ్ఛంద సంస్థతో కలిపి నిర్వహిస్తున్నాం. అక్కయ్యపాలెంలోని అబిద్‌నగర్‌లో కార్యాలయం ఉంది. ఏ సమస్య ఉన్నా చిన్నారులు ఈ నంబర్‌కు ఫోన్ చేసి సహాయాన్ని పొందవచ్చు.

**- డేవిడ్ రాజు**, చైల్డ్‌లైన్ 1098 జిల్లా కో-ఆర్డినేటర్

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# ఆపదలో చిన్నారులు

... 5వ పేజీ తరువాయి

తమను హాస్టళ్లలో చేర్పించి చదివించాలంటూ ఫోన్లు చేస్తున్నారు. లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని, కొట్టడం, తిట్టడం చేసు _న్నారని (ఇళ్లలో, బంధువుల్లో), అక్రమంగా తరలిస్తున్నారని, తమను విక్రయి స్తున్నారంటూ పలువురు చైల్డ్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేస్తున్నా రు. ఆయా ప్రాంతాలకు చైల్డ్‌లైన్ సిబ్బంది పోలీసులు, వలంటీర్ల సహాయంతో వెళ్లి వారికి అవసరమైన సహాయాన్ని ఇతర ప్రభుత్వ శాఖల సహాయంతో అందిస్తున్నారు.

## ప్రత్యామ్నాయం చూపిస్తూ..

బాల్య వివాహం చేసేందుకు యత్నిస్తున్న తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే ఆ చిన్నారులను గర్ల్స్ హోమ్స్‌లో ఉండేలా ఏర్పాటుచేయడం, తల్లిదండ్రుల నుంచి వేధింపులు ఎదుర్కొంటున్న చిన్నారులను హాస్టళ్లలో చేర్పించడం, అనాథలను బాల సదనాల్లో, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే హోమ్స్‌లో ఉంచడం వంటి పనులను అధికారులు చేస్తున్నారు. లైంగిక వేధింపులు, ఇతర సమస్యలను కూడా అధికారులు పరిష్కరిస్తున్నారు. ఫోన్ వచ్చిన ప్రాంతానికి గంటలో చేరుకుని వారికి సహాయాన్ని అందిస్తున్నారు.

## భారీగా ఫోన్లు

గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఉమ్మడి జిల్లాలో 573 మంది చిన్నారులు చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నంబర్‌కు ఫోన్ చేశారు. వీటిలో లైంగికంగా వేధిస్తున్నారంటూ ఎనిమిది మంది, బాల్య వివాహం చేస్తున్నారంటూ 78 మంది, బలవంతంగా పనిలో పెట్టారంటూ 33 మంది, శారీరకంగా హింసిస్తున్నారంటూ 29 మంది, బలవంతంగా బెగ్గింగ్‌లోకి దించుతున్నారంటూ 33 మంది, స్కూళ్లు, కాలేజీల్లో (కార్పొరేట్ స్కూల్స్, కాలేజీ హాస్టళ్లలో) వేధింపులకు గురిచేస్తున్నారంటూ 24 మంది చిన్నారులు ఫోన్ చేశారు. అదేవిధంగా విద్యాపరమైన సహాయం కోరుతూ 55 మంది, వైద్య సహాయం కోసం 18 మంది, షెల్టర్ కావాలంటూ మరో 41 మంది చైల్డ్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేశారు. వీరికి అవసరమైన సహాయాన్ని అధికారులు అందించారు. 2018 నుంచి ఇప్పటివరకు జిల్లాలో ఈ తరహా ఇబ్బందులతో ఉమ్మడి జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి 3,661 ఫోన్లు వచ్చినట్టు వెల్లడించారు.

Date: 10/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

